

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

17 డిసెంబర్ 2025 పేజీలు : 08




# హై లెవల్‌కు నోచుకోని వంతెనలు ?

- వాగులు పొంగితే.. నిలుస్తున్న రాకపోకలు
- ప్రతి ఏటా ఇదే తంతు !
- ఏళ్ల తరబడి నుండి పట్టించుకోని ప్రభుత్వాలు
- ఇబ్బందుల్లో పలు గ్రామాల ప్రజలు



**ఏళ్ల తరబడి నుండి ఆ వంతెనలు హై లెవెల్‌కి నోచుకోక వర్షాకాలంలో వంతెనలపై ఉధృతంగా నీరు ప్రవహిస్తున్నడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో ఆ గ్రామాల ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. పలు ప్రభుత్వాలు మారుతున్న పట్టించుకునే నాధుడే కరువవ్వడంతో ప్రతి ఏటా ఇబ్బందులు తప్పడం లేదు. అత్యవసర సమయాల్లో అయితే.. ఆ ప్రజల బాధలు వర్ణాతీతం. ఈ పరిస్థితి మర్రిపాడు మండలంలో చోటు చేసుకుంది.**

మర్రిపాడు, మేజర్‌న్యూస్ :

జిల్లా సరిహద్దు మండలమైన మర్రిపాడు మండలంలో పలు గ్రామాల వద్ద ఉన్న లోతట్టు వంతెనలతో ప్రతి ఏటా ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా మండల పరిధిలోని సన్నువారుపల్లి వద్దనున్న వంతెన. ఈ వంతెన వద్దనున్న బొగ్గేరు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో అటు పక్కన ఉన్న 20 గ్రామాల ప్రజలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండల పరిధిలోని సింగనపల్లి దగ్గర నుంచి కృష్ణాపురం, పెగళ్లపాడు, ఏపిలిగుంట, చిలకపాడు, అల్లంపాడు, ఖాదర్పూర్, ఇర్లపాడు, ఇసుకపల్లి, రాజులపాడు ఇంకా తదితర గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన మర్రిపాడుకి నిత్యవసరాల నిమిత్తం కానీ, ప్రభుత్వ కార్యాలయాలకు కానీ రావాల్సి ఉంది. ఈ తరుణంలో ఆ వంతెన వద్దనున్న బొగేరు ఉప్పొంగితే రాకపోకలు బంద్ అవుతున్నాయి. దీంతో ప్రతి ఏటా ఆ గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. అదే సమయంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వారి ఇబ్బందులు ఇక చెప్పనక్కర్లేదు. ఏళ్ల తరబడి నుండి ఈ సమస్య ఉన్నప్పటికీ ఏ పాలకుడు గాని.. అధికారి గాని.. పట్టించుకునేనాధుడే కరువ య్యాడు. ఇదే తరుణంలో పడమటి నాయుడుపల్లి,

-మిగతా 2లో

### సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ..

## సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నాం

### ఇష్టాగోష్టిలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

జిల్లాలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, తూర్పు ప్రాంతంతో సమానంగా పశ్చిమ మెట్ట ప్రాంత సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌గా పదవీబాధ్యతలు చేపట్టి మూడు నెలలు పూర్తయిన సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పాత్రికేయులతో కలెక్టర్ హిమాన్షు శుక్ల ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జిల్లా అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ పాత్రికేయులకు వివరించారు.

#### పరిశ్రమల ఏర్పాటుపై ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నాం

జిల్లాలో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియపై ప్రధానంగా దృష్టి సారించినట్లు కలెక్టర్ చెప్పారు. నెల్లూరు జిల్లా దక్షిణ ప్రాంతంతో

-మిగతా 2లో

### ఏపీలో పీఎంఎఫ్‌బీవై, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద 2,600 కోట్ల క్లెయిమ్‌లు

## పెండింగ్‌లో ఉన్నాయా ?

### లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్న



**గత ఐదేళ్లలో ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్‌డబ్ల్యూబీసీఐ ఎస్) అమలు స్థితిపై నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్‌సభలో పలు విషయాలపై ఆరా తీశారు.**

వివరాలు 2లో

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026పై రాజకీయ నేతలతో సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం వారు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 కార్యక్రమాన్ని చేపట్టనున్న నేపథ్యంలో మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్ని పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026పై జిల్లా రెవిన్యూ అధికారి కె.విజయకుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గతంలో 21 సంవత్సరాల క్రితం అనగా 2002లో జరిగిందని, నేడు మళ్లీ చేపట్టడం జరిగిందన్నారు. పోలింగ్ స్టేషన్లో 1200 మంది ఓటర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా బూత్ లెవెల్ ఆఫీసర్లను నియమించడం జరుగుతుందన్నారు. బూతు లు ఆఫీసర్లకి సంబంధిత సిబ్బందికి అవసరమైన శిక్షణను ఇప్పించడం జరుగుతుందన్నారు. ఇంటింటికి సర్వే చేసి వివరాలు అందించడం జరుగుతుందని తదుపరి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు లేవనెత్తనపల్లి అంశాలపై స్పందిస్తూ.. వారి సూచనలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని, ఓటర్ల లిస్టులో డోర్ నెంబర్లు ఉండేలా చూడాలని పార్టీ ప్రతినిధులు కోరారని తెలిపారు. తదనుగుణంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా పలు ఫార్మ్‌లను వాటి ఆవశ్యకతను అందరికీ వివరించారు. కార్యక్ర మంలో బిజెపి నుంచి రాజేష్, శ్రీనివాసులు, బీఎస్పీ నుంచి శ్రీరామ్, సిపిఎం నుంచి మాదాల వెంకటేశ్వర్లు, దయాకర్, కాంగ్రెస్ పార్టీ నుంచి సంజయ్ కుమార్, సుధాకర్, తెలుగుదేశం పార్టీ నుంచి రసూల్, వైయస్సార్సీపి నుంచి శేషయ్య తదితరులు హాజరయ్యారు.

## 19న ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఈనెల 19వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు కలెక్టరే ట్‌లోని తిక్కన ప్రాంగణలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ హిమా న్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతినెలా 3వ శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డేను ప్రత్యేకంగా నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఏపీలో పీఎంఎఫ్‌బీవై, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద 2,600 కోట్ల క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయా ?

### లోక్ సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్న

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్) అమలు స్థితిపై నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్‌సభలో పలు విషయాలపై ఆరా తీశారు. జూన్ 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో పీఎంఎఫ్‌బీవై, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద దాదాపు రూ.2,600 కోట్ల క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నది నిజమేనా ? అని వివరాలు కోరారు. నెల్లూరు జిల్లా నుండి రూ.101 కోట్ల పెండింగ్ క్లెయిమ్‌లతో 35 వేల మంది రైతుల దరఖాస్తులు 2022-23 రబీ పంటకాలం నుండి పెండింగ్‌లో ఉన్నాయనేది వాస్తవమేనా.. అని ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్నాథ్ ఠాకూర్ సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదట ప్రధాన మంత్రి ఫసల్ యోజన (పీఎంఎఫ్‌బీవై)ను 2016 ఖరీఫ్ సీజన్ నుండి 2019 ఖరీఫ్ సీజన్ వరకు అమలు చేసిందనీ, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పీఎంఎఫ్‌బీవై అమలును నిలిపివేసి, సొంత నిధులతో కూడిన ఉచిత పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాల తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ 2022 సీజన్ నుండి ఇ-క్రాప్ ఆధారంగా పీఎంఎఫ్‌బీవైలో తిరిగి చేరిందని వివరించారు. 2022-23 రబీ నుండి 2024-25 రబీ కాలానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రీమియం సబ్సిడీ వాటా రాకపోవడంతో నెల్లూరు జిల్లా రైతులతో సహా క్లెయిమ్‌లలో కొంత భాగం చెల్లించాల్సి ఉందని, అయితే, కేంద్ర ప్రభుత్వనికి సంబంధించిన ప్రీమియం సబ్సిడీ వాటా విడుదల చేయబడిందన్నారు. క్లెయిమ్‌లు గత సీజన్లలో రాష్ట్ర అర్హత కలిగిన రైతులకు కూడా విడుదల చేశామని వివరించారు.

## హై లెవెల్‌కి నోచుకోని వంతెనలు

*(మొదటి పేజీ తరువాయి)*

చుంచులూరు వద్దనున్న వంతెనల వద్ద కూడా ఇదే పరిస్థితి. కుంటనీళ్లపాడు అనంతపురం మధ్య ప్రవహిస్తున్న కేతామన్నేరు వాగు ఉప్పొంగితే ఆయా గ్రామాలకు కూడా రాకపోకలు నిలిచిపోతున్నాయి. అలాగే మండల పరిధిలోని చినమాచునూరు పంచాయతీ, ఉదయగిరి, నెల్లూరు వెళ్లే రహదారిలో నిర్ధనంపాడు వద్ద కూడా వంతెన వద్ద తిప్పలు తప్పడం లేదు. ఇకపోతే తిక్కవరం నుంచి పల్లవోలుకు వెళ్లే రహదారిలో ఇదే పరిస్థితి. ఇలా మండలంలోని పలు గ్రామాల వద్ద వంతెనలో హై లెవెల్‌కు నోచుకోక పోవడంతో వర్షాకాలంలో ఆ గ్రామాల ప్రజలు పడరాని పాట్లు ఏళ్ల తరబడి నుండి పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకుని ఆ వంతెనలను హై లెవెల్‌కు పెంచాల్సిందిగా ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నాం

*(మొదటి పేజీ తరువాయి)*

సమానంగా పశ్చిమ మెట్ట ప్రాంతాలను కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్నది తన ప్రధాన సంకల్పంగా కలెక్టర్ వివరించారు. ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట ప్రాంతాల్లో కూడా పరిశ్రమలు స్థాపించేందుకు పలువురు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే 11 పెద్ద కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయని, ఆరు కంపెనీల కోసం భూసేకరణ జరుగుతుందన్నారు. మరో 5 కంపెనీల కోసం భూములు చూస్తున్నట్లు చెప్పారు. జలదంకి, దుత్తలూరులో కొన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు చేపట్టామన్నారు.

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) ప్రాజెక్టు కోసం 6 వేల ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉండగా, 3200 ఎకరాలను సేకరించినట్లు చెప్పారు. మరో 2800 ఎకరాలు కూడా సిద్ధం చేశామని, ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అన్ని అనుకూలిస్తే 2027 ఫిబ్రవరిలో బిపిసిఎల్ ప్రాజెక్టు భూమిపూజ సన్నాహాలు చేసి జిల్లా ప్రజలకు శుభవార్త అందిస్తామన్నారు. ఇండోసోల్ పరిశ్రమకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని, ఈ ప్రాజెక్టు కూడా కొలిక్కి వచ్చిందన్నారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు ఆయా ప్రాంతాల ప్రజల అభివృద్ధిని కూడా దృష్టిలో పెట్టుకొని పరోక్షంగా ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చెప్పారు. 30 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఇఫ్కో కిసాన్‌సెజ్‌కు భూములను కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మొత్తం 2772 ఎకరాల్లో 1600 ఎకరాలను ఇఫ్కో సంస్థ అభివృద్ధి చేయనుండగా, 120 ఎకరాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. రాబోయే రెండేళ్లలో భూమిని అభివృద్ధి చేసి కార్యకలాపాలు ప్రారంభించే లా లక్ష్యాలు నిర్దేశించినట్లు చెప్పారు. రామాయపట్నం పోర్టు, ఇండోసోల్, బిపిసి ఎల్ పరిశ్రమల ఏర్పాటుతో కావలి నియో జకవర్గం ఒక ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందనుందని కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఒక ప్లాన్‌ను తయారుచేసి ప్రభుత్వానికి పంపిన ట్లు చెప్పారు. కోవూరు చక్కెర కర్మాగారాన్ని ఎపిఐఐసికి అప్పగించి పరిశ్రమల స్థాపనకు కృషిచేస్తామన్నారు. రైతులకు, ఉద్యోగులకు సంతృప్తికరమైన పరిహారం అందించి, ఆ ప్రాంతంలో పర్యావరణ హితమైన పరిశ్రమల ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కలెక్టర్ వివరించారు. నెల్లూరు సిటీలో కూడా బ్యాంకింగ్, ఫైనాన్సింగ్ రంగాలను అభివృద్ధి చేస్తూ, ఇక్కడే యువతకు ఐటి తరహా ఉద్యోగాలు కల్పించేందుకు ఉన్నత రంగాల్లో స్థిరపడిన పలువురు పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించనున్నట్లు చెప్పారు.




### వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. డెల్టాను ఆధునీకరణకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా ఇతర వాణిజ్య పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తామన్నారు. ప్రతి గ్రామంలో నైపుణ్యాభివృద్ధితో, సరికొత్త విధానాలతో పంటలను సాగు చేసే ఒక చాంపియన్ ఫార్మర్‌ను ఎంపిక చేసి, ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

### గ్రీవెన్స్ పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశాం

జిల్లాలో ప్రతి సోమవారం పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందించే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు కలెక్టర్ చెప్పారు. ప్రతి అర్జీని కూడా పరిష్కరించేత వరకు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. పరిష్కరించిన అర్జీలపై కూడా అర్జీదారుల అభిప్రాయం తెలుసుకుంటున్నామని, ఇందుకోసం కలెక్టరేట్‌లో ఆడిట్ టీంలు పనిచేస్తున్నట్లు చెప్పారు.

### త్వరలోనే వన్ విలేజ్.. వన్ మంత్.. 4 విజిట్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తాం

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా త్వరలోనే ఒక గ్రామం.. ఒక నెల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఒక నెలలో ఒక గ్రామంలో నాలుగుసార్లు అధికారులే నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను ఒకటికి రెండు సార్లు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తారని చెప్పారు. కనీసం ఆ గ్రామంలో 50 శాతం సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. పర్యాటకంగా కూడా జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. మైపాడు బీచ్‌ను పర్యాటకులు ఆకర్షించేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఉదయగిరి కోటను కూడా వారసత్వ సంపదగా అభివృద్ధి చేస్తామన్నారు. పారిశ్రామిక ప్రగతితో జిల్లా ఆర్థిక పరిపుష్టికి బాటలు వేస్తూ, అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు బాధ్యతా యుతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బ్రిజిత తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన పోలియో సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 21, 22, 23వ తేదీలలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు వారి పరిధిలోని సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో చిన్నారులకు వేయించిన ఈ కార్యక్రమంలో కూడా మళ్ళీ వేయించడం వలన ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు ప్రాముఖ్యతను వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి బిడ్డకు రెండు చుక్కలు పోలియో రహిత సమాజం మనం లక్ష్యంగా పనిచేయాలన్నారు. వింజమూరు మండల పరిధిలో 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులు 3956 మందికి పోలియో చుక్కలు వేయించేందుకు లక్ష్యంగా



నిర్ణయించుకుని 46 బూతులను ఏర్పాటు చేయడమైనదన్నారు. 44 జనరల్ బూతులు బూతులు ఒక మొబైల్ బూత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు వీటిని పర్యవేక్షించేందుకు ఐదు రూట్లుగావిభజించి ఐదు మంది పర్యవేక్షకులను నియమించి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. 21వ తేదీన బూతుల్లో 22, 23 ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ ఓబయ్య డాక్టర్ మస్తాన్‌బాబు, సిహెచ్ఓ సక్కుబాయి కే.వెంకటసుబ్బయ్య సూపర్వైజర్ తేజస్విని షేక్ షకీల తదితరులున్నారు.

# ప్రత్యేక కార్యక్రమంలో రెవిన్యూ సమస్యల పరిష్కారం



## నెల్లూరు రూరల్ మండల తహసిల్దార్ కృష్ణ ప్రసాద్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూపరమైన సమస్యలతో పాటు ఇతర శాఖల సమస్యలను పరిష్కారం చేసే దిశగా శాశ్వత పరిష్కారం కొరకు ఒక నెల.. ఒక గ్రామం.. నాలుగు సార్లు సందర్శన అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నెల్లూరు రూరల్ మండల తహసిల్దార్ కృష్ణ ప్రసాద్ తెలియజేశారు. అనంతరం నెల్లూరు రూరల్ మండల తహసిల్దార్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్ల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ తెలియజేశారు. ఈనెల 12, 17, 23, 29 తేదీల్లో అధికారుల బృందం శాఖల వారీగా గ్రామానికి వచ్చి సమస్యల పైన ప్రజల నుంచి, రైతుల ద్వారా సమస్యల పైన దరఖాస్తు స్వీకరించి శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపిస్తామని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ తెలియజేయడం జరిగింది.

# జడ్పీ హైస్కూల్లో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మండలంలోని సర్వాయిపాలెం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో కావలి రూరల్ మండలం సర్వాయి పాలెంలో జడ్పీ హైస్కూల్లో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ తిరుమలరెడ్డి హాజ రయ్యారు. అలాగే వారు మాట్లాడుతూ.. డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు అనే విధానంతో డ్రగ్స్ రహిత సమాజం మనందరి బాధ్యత నేటి యువ తే రేపటి దేశ భాగ్య విధాతలని నేడు ఎంతో మంది యువకులు స్నేహితుల ప్రోత్సలం దరిద్ర కారణాలతో చిన్నచిన్న విషయాల్లో విష వల యంలో చిక్కుకొని వారి భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. డ్రగ్స్‌కు బానిసవ్వడం వలన గుండె ఊపిరితిత్తులు, మెదడుపై తీవ్ర ప్రమాదం చూపడమే కాక డబ్బు లేక దొంగతనాలు, నేరా లు పాల్పడే అవకాశం ఉండి అని ఈ కారణాల



వల్ల కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా కృంగిపోతుందని తెలియజేశారు. మత్తు పదా ర్థాలను నిర్మూలించిన కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు మన అందరి బాధ్యతని, విద్యార్థులు చెడు అలవాట్లు ఉన్న స్నేహితులకు దూరంగా ఉండి చదువు మీద దృష్టి పెట్టి క్రీడలు, సృజనాత్మక పనులపై మనసు మళ్లించి తమ విలువైన జీవితాలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మా స్థలం ముందు చికెన్ షాప్ పెట్టారు..

## వాటిని తొలగించాలని అధికారులకు పద్మావతి శ్రీదేవి వినతి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో టీడీపీ మహిళా నేత పద్మావతి శ్రీదేవి కావలి జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, మదురుపాడు జాతీయ రహదారి ప్రక్కన సర్వేనెంబర్ 651/3ఏ లో 66 అంకరముల ప్లాటు ఉన్నది. అది గత 2020- 21వ సంవత్సరంలో మా కుమారుడు సింగంశెట్టి లీలా వెంకట శ్రీహర్ష పేరుతో 36 అంకణాలు మా కోడలు శోభనాల సాయి సుస్మిత పేరుతో 30 అంకణాలు కొలుగోలు చేశామని, అయితే బిఎస్ఎన్ఎల్ సమస్త వారు ఒక రూము నిర్మించాలని తెలిపారు. అయితే 651/3-3బిలో ప్రభుత్వ భూమి ఉందని ఆ భూమిలో కట్టాల్సిన బిఎస్ఎన్ఎల్ భవనము పొరపాటున మా పట్టా భూమిలో కట్టారని దాన్ని తొలగించాలని బిఎస్ఎన్ఎల్ మేనేజర్‌కు ఆర్టిఏ ద్వారా కూడా వినతి పత్రాన్ని అందించామని తెలిపారు. అలాగే మున్సిపాలిటీకి ఖాళీ స్థలం పన్ను కూడా చెల్లించుకుందామని ఈ సందర్భంగా తెలిపారు. అయితే మా స్థలం మాకు ఇప్పించవలసిందిగా అధికారులకు విన్నవిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి శ్రీదేవి, వారి కోడలు శోభనాల సాయి సుస్మిత పాల్గొన్నారు.

# కందుకూరు, వెల్లంటి గ్రామాలలో పొలం పిలుస్తుంది



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని గొల్ల కందుకూరు, వెల్లంటి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి ఎస్వి నాగమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. రైతులు వరి నాటేటప్పుడు ముందుగా దుక్కిలో ఎకరానికి ఒక డిఏపి కట్ట వేసుకోవాలని తెలిపారు. ఈ మధ్య కురిసిన వర్షానికి నారుమడులు నష్టపోయిన రైతులకు విత్తనాలు అందజేయడం జరిగింది. రైతులు యూరియాని ఎకరాకి మూడు బస్తాలు మాత్రమే వేసుకోవాలని అంతకన్నా ఎక్కువ వేసుకుంటే పురుగు మందులు ఖర్చులు అధికమవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు సురేష్, కారుణ్య, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# భూముల సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తాం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భూముల సమస్యలను వేగవంతంగా పరిష్కారం చేస్తామని మండల తహసిల్దార్ స్వప్న అన్నారు. మంగళవారం బ్రహ్మదేవి గ్రామం నందు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు భూముల సమస్యల పరిష్కారం కార్యక్రమాన్ని తహసిల్దారు నిర్వ హించారు. ఈ సందర్భంగా భూముల సమస్యల పైన మూడు అర్జీలను తహసిల్దారు రైతుల నుంచి తీసుకున్నారు. కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, విష్ణువర్ధన్ రావు, దీనయ్య, షేక్ అలీ ముత్తు, ఎంపీడీవో నాగమణి, వీఆర్వో నారాయణ, పంచాయతి కార్యదర్శి లెనిన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాళెం పంచాయతీ గానుగపెంటపల్లి సచివాలయంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇన్చార్జి తహసీల్దారు షాజియా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలో వివిధ భూ సమస్యలపై రైతులు 11 అర్జీలు అందజేశారని, వాటికి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఆర్ఐ అబ్బాస్‌అలీ, వీఆర్వో మాలకొండయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# పీహెచ్సీని సందర్శించిన అధికారులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలోని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా శాఖ అధికారిణి హుస్సేనమ్మ మంగళవారం తనిఖీ చేశారు. మండలంలో జరుగుతున్న దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ కార్యక్రమం, లార్వా సర్వే తదితర అంశాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమీల రాజకుమారి, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు ఆరోగ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎంపీ 63వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### నారాయణ మెడికల్ గ్రూప్స్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సమాజంలో బడుగు, బలహీన వర్గాలకు, పేద, మధ్యతరగతి ప్రజలకు, గ్రామాల్లో, పట్టణాల్లో, మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తున్న పీఎంపీల పండగ రోజే పిఎంపి దినోత్సవంఅని నారాయణ మెడికల్ గ్రూప్స్ ఎజిఎం భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాడు పొగతోటలోని నారాయణ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని ఏజిఎం ఛాంబర్ నందు పిఎంపిడే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీ, శనివారం నాడు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ ఏనుగు సుందర రామిరెడ్డి మెమోరియల్ రోటరీ క్లబ్ ఆడిటోరియం నందు జరగనున్న పిఎంపి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారత దేశంలో ప్రధమ, ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న అసోసియేషన్ లలో పిఎంపి అసోసియేషన్ ఒకటని, గత 63 సంవత్సరాలు సుదీర్ఘంగా అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లో ప్రధానమైనదని పేర్కొన్నారు. పీఎంపీలు ప్రతి సంవత్సరం పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు ఒక్కొక్క అంశాన్ని లక్ష్యంగా చేసుకొని అవగాహన కల్పిస్తుంటారని, గత సంవత్సరం క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ర్యాలీలు నిర్వహిస్తూ, ప్రభుత్వం చేపట్టిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేయించుకుందాం ఇంటింటికి క్యాన్సర్ వైద్య పరీక్షలు విజయవంతం చేయుటలో ప్రధాన పాత్ర పోషించారని కొనియాడారు. 2026 సంవత్సరంలో అవయవదానం పట్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ధ్యేయంగా ముందుకు సాగుతారని అన్నారు. జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ.. పిఎంపి 63వ దినోత్సవమునకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.సుజాత జ్యోతిప్రజ్వన చేస్తారని, ముఖ్యఅతిథిగా నగర కమిషనర్ వైఓ నందన్, విశిష్ట అధితులుగా విక్రమ సింహపురి యూనివర్సిటీ ఉపకుపతి అల్లం శ్రీనివాసరావు, డిఎల్ఓ, ఏడిఎంహెచ్ఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలీ, నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎం.కనకాద్రి, ఆత్మీయ అతిథిగా నారాయణ హాస్పిటల్ ఏజిఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి, అవయవదానం పై అవగాహన కల్పించడానికి సీనియర్ కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ ఎం.శార్వాణి, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ పి.సురేంద్ర కుమార్, వైద్య విజ్ఞానాన్ని అందించడానికి న్యూరాలజిస్ట్ డాక్టర్ ఏ.వైష్ణవి, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కే.భాస్కర్, లాప్రోస్కోపీ సర్జన్ డాక్టర్ పి.అమర్నాథ్ రెడ్డి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ బి.రాజశేఖర్ రెడ్డి, పల్మనాలజిస్ట్ డాక్టర్ సి.ప్రేమ్ దీప్, స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎస్.శ్వేత, గైనకాలజిస్ట్ డాక్టర్ వి.విజయలక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులుగా ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎ.జయప్రకాష్, అద్వకేట్ పి.రమాదేవి, 29వ డివిజన్ కార్పొరేటర్ షేక్ సత్తార్ పాల్గొంటారని అన్నారు. కావున జిల్లాలోని ప్రతి పీఎంపీ సభ్యుడు విధిగా, తప్పనిసరిగా హాజరై వైద్య విజ్ఞానాన్ని పెంపొందించుకొని పై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.పీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, నాయకులు నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, నంద్యాల మాలిని, గొల్లపల్లి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా పునర్విభజనపై.. సైదాపురంలో నిరసన సెగలు

### నెల్లూరు ముద్దు తిరుపతి వద్దు అంటూ నిరసనలు : ప్రజా సంఘాలు






**సైదాపురం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పునర్విభజనపై సైదాపురంలో నిరసన సెగలు రగులుతున్నాయి. సైదాపురం మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయొద్దని, యథా తథంగా నెల్లూరు జిల్లాలోనే ఉంచాలని కోరుతూ మండల ప్రజలు, ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాలు, ఎమ్మార్పీఎస్ అఖిల భారత రైతుకుల సంఘం నాయకులు ఆందోళనలను కొనసాగిస్తున్నారు. సైదాపురం ప్రజలు పెద్ద ఎత్తున సైదాపురం మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. తిరుపతి వద్దు.. నెల్లూరు ముద్దు, సేవ్ సైదాపురం అంటూ పెద్ద ఎత్తున సైదాపురం తహసిల్దార్ కార్యాలయం దద్దరిల్లేలా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైదాపురం నుంచి తిరుపతికి దూరం 120 కిలోమీటర్లు కాగా నెల్లూరుకు 40 కిలోమీటర్ల దూరం కాగా ప్రతి అరగంటకు బస్సు సౌకర్యం ఉందన్నారు. సైదాపురం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతామన్నారు. సైదాపురం మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలన్నది మండల ప్రజల ఏకాభిప్రాయమన్నారు. సైదాపురం మండల ప్రజల వినతి పత్రాన్ని సైదాపురం మండల తహసిల్దార్‌కి అందజేశారు. మండల తహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైదాపురం మండల నాయకులు టీచర్స్ అసోసియేషన్ సంఘాలు, ప్రజా సంఘాలు, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, రైతు కూలి సంఘం యువకులు పాల్గొన్నారు.

## ఈనెల 21న హిందూ సమ్మేళన కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రీయ స్వయంసేవ సంఘ వ్యవస్థాపితమై శతవసంతాలను పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 21వ తేదీ ఆదివారం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని పసుపులేటి శివశంకర శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుంది. స్థానిక శ్రీ వేద గాయత్రి అమ్మవారి ఆలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లలిత మహేశ్వరి భరద్వాజ ఆశ్రమపీఠాధిపతి రామాయణం మహేష్ స్వామీజీ స్థానిక ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వక్త ఆర్ఎస్ఎస్ విభాగ కార్య కరని సభ్యులు బాలు సుబ్బారావు కార్యక్రమం నిర్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త మద్దూరి గోపాల్‌రెడ్డి ఇతర కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తారన్నారు. కావున కార్యక్రమానికి హిందూ భక్తులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యతోనే అభివృద్ధి

### ఏపీ ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో బాగా చదువుకోవాలని విద్యతోనే అన్ని విధాల అభివృద్ధి చెందుతారని ఏపీ ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు పేర్కొన్నారు మంగళవారం ఏఎస్పేట మండలం హసనాపురం గ్రామంలోని మండల పరిషత్ మాదిరి ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే ఎంఈఓలు జ్యోతి, డి.సాయి ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓఎన్ఆర్ఐ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పూర్ణలత, హబీబా, రాజగోపాలాచారి, ఫయాజ్ అలీ కలిసి విద్యార్థులందరికీ విద్యా సామాగ్రి, ఒక స్టీల్ వాటర్ బాటిల్ స్టీల్ గ్లాసు వగైరాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పాఠశాల, సంక్షేమ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు మండల విద్యాశాఖ అధికారులు చేతుల మీదుగా విద్యార్థులందరికీ విద్యా సామాగ్రి అందజేయడం జరిగినది అనంతరం రాష్ట్ర డైరెక్టర్అబ్బూరి రమేష్ నాయుడు మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని, తాను ఇదే పాఠశాలలో కష్టపడి బెత్తము దెబ్బలు తిని పైకి వచ్చానని, కానీ ఇప్పుడు బెత్తము దెబ్బలు లేవని విద్యార్థులు భయంగా శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని వివరించారు. ప్రతి విద్యార్థి బాగా చదివి చదివిన పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. జీఎఫ్ఎల్ఎన్ 100శాతం సాధించాలని, జీఎఫ్ఎల్ఎన్ 100శాతం సాధించిన పాఠశాల మొట్టమొదటి పాఠశాలగా హసనాపురం ఉండాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడును శాలువా కప్పి బొకే అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల ప్రణాళిక పక్కాగా నిర్వహించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి విద్యార్థులు ఉత్తమ పలితాల సాధనకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని ఎంపీడీవో బీ.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక ప్రత్యేక పర్యవేక్షణాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రెమిడియల్ తరగతులు నిర్వహించి వారు కూడా తోటి విద్యార్థులతో పోటీ పడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రవ ణంలో ప్రత్యేకాధికారి సీహెచ్ మణికుమార్, డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లా, ఎంఈవోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన కార్మికులు భారీ ర్యాలీ నిర్వహణ





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 42 రోజులుగా నిరసన తెలుపుతున్న నెల్లూరు నగరపాలక సంస్థ (ఎన్ఎంసి) కార్మికుల (ఆప్కాస్ ఉద్యోగులు) ఆందోళన ఉధృతమైంది. తమ మొర ఆలకించకపోవడంతో, మంగళవారం ఉదయం నుండి పారిశుద్ధ్య కార్మికులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులు, డ్రైవర్లు విధులు బహిష్కరించి, నిరసనను మరింత తీవ్రం చేశారు. ర్యాలీ, పోలీసులతో సంప్రదింపులు మంగళవారం ఉదయం కార్మికులు నెల్లూరు నగరం, మాగుంట లేఔట్ అనిల్ గార్డెన్స్ వద్ద ఉన్న పార్కు నుండి భారీ ర్యాలీగా రాష్ట్ర మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీనితో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులు మోహరించారు. నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు ర్యాలీ వద్దకు చేరుకుని యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. మంత్రి పర్సనల్ సెక్రటరీని (పీఎస్) ర్యాలీ వద్దకే పిలిపిస్తామని, ఆయనకు తమ సమస్యలను తెలియజేయవచ్చని పోలీసులు హామీ ఇచ్చారు. పోలీస్ ఉన్నతాధికారుల విజ్ఞప్తికి అంగీకరించిన యూనియన్ నాయకులు, ర్యాలీ వద్దకు వచ్చిన మంత్రి పర్సనల్ సెక్రటరీ వెంకటేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు, సమస్యల తీవ్రతను వివరించారు. సమస్యలు పరిష్కరించేంత వరకు విధుల బహిష్కరణ, ఆందోళన కొనసాగుతుందని యూనియన్ నాయకులు మంత్రి పీఎస్, పోలీసులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నెల్లూరు నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సీఐటీయూ నెల్లూరు రూరల్ కార్యదర్శి కే.పెంచల నరసయ్య మాట్లాడుతూ.. గత సమ్మె సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కమిషనర్ నందన్ హామీ ఇచ్చిన సమ్మె కాలం జీతాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇచ్చే సంప్రదాయాన్ని అకస్మాత్తుగా నిలిపివేశారు అని వాటిని పునరుద్ధరణ చేయాలని తెలిపారు. తక్షణమే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సీఐటీయూ నెల్లూరు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు సుధాకర్, డీవైఎఫ్ఐ నెల్లూరు నగర కార్యదర్శి బీపీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జోరేపల్లిలో గ్రామ సమస్యల పరిష్కార వేదిక




**రాపూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక నెల–ఒక గ్రామం నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జోరేపల్లిలో గ్రామ సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాపూరు తాసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో భవాని, రాపూరు పిఏసిఎస్ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు హాజరై ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. జోరేపల్లి గ్రామపంచాయతీలో నెలకొని ఉన్న వివిధ సమస్యలను ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. పరిష్కార వేదికలో తమ సమస్యలను తెలియపరిచిన ప్రజలకు అక్కడికక్కడే పరిష్కారం మార్గాన్ని చూపించి మరికొన్ని విజ్ఞప్తులకు త్వరలోనే పరిష్కారం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రతినెల ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని నాలుగు సార్లు పరిష్కార వేదికలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించే దిశలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో భవాని, రాపూరు పిఏసిఎస్ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు చెప్పారు. ఈ సందర్భంగా పలు రైతులు వారివారి సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి కొన్నికొన్ని చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించి దిశగా అధికారులు దృష్టిసారించాలని స్థానిక ప్రజలు కోరారు. గ్రామంలోని పలు సమస్యలతో పాటు ప్రజలకు ఉన్నటువంటి రెవెన్యూ, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు పరిష్కార వేదిక కార్యక్రమానికి తమ జోరేపల్లి గ్రామపంచాయతీని ఎన్నుకున్నందుకు మండల అధికారులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాపూరు పిఏసిఎస్ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి చెప్పారు.

# 80-శాతం రాయితీతో వరి విత్తనాలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** దిత్వా తుఫాన్ కారణంగా నారుమళ్ళు దెబ్బతిన్న రైతులకు 80శాతం రాయితీతో వరి విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు పొదలకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివ నాయక్ పేర్కొన్నారు. మండలంలోని బిరదవోలు సచివాలయం పరిధిలోని బ్రాహ్మణపల్లి, కళ్యాణపురం, ముత్యాలపేట, చెర్లోపల్లి, బిరదవోలు, పార్లపల్లి గ్రామాల రైతులకు మంగళవారం వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వరి విత్తనాలను 80శాతం రాయితీతో అందించి రైతులకు అండగా నిలిచిందన్నారు. టీడీపీ యూనిట్ ఇంచార్జ్ వెన్నపూస వెంకట రమణారెడ్డి మాట్లాడు తూ.. సచివాలయం పరిధిలోని 120 ఎకరాలకు వరి విత్తనాలు, మరియు రెండో విడత 800 బస్తాలు యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ సీజన్లో రైతులకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో తుఫాను కారణంగా నారుమళ్ళు దెబ్బతిన్న రైతులకు 80శాతం రాయితీతో వరి విత్తనాలు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రతాప్, మండల తెలుగు రైతు అధ్యక్షులు యత్తపు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ వెన్నపూస శ్రీనివాసులు రెడ్డి, వర్ధినేని రమణయ్య నాయుడు, బడుగు సూర్యనారాయణ, బడుగు శ్రీనివాసులు, పెంచలయ్య, వెన్నపూస కృష్ణారెడ్డి, పోసిన ఆదెయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇనుకుర్తిలో వరి విత్తనాలు పంపిణీ

● 2వ విడత యూరియా కూడా అందజేత



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఇనుకుర్తి సచివాలయం పరిధిలో దిత్వా తుఫాను కారణంగా నారుమళ్లు దెబ్బతిన్న రైతులకు మంగళవారం వరి విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంసీ డైరెక్టర్ అక్కెం సుధాకర్ రెడ్డి ముదిగేడు, ఇనుకుర్తి గ్రామాలలోని రైతులకు విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం రాయితీతో విత్తనాలు అందజేస్తోందన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి రాయితీపై విత్తనాలు అందజేసేలా కృషిచేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ వ్యవసాయ సీజన్లో వరి పంట సాగు చేస్తున్న రైతులకు రెండో విడత యూరియా బస్తాలు కూడా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ అసిస్టెంట్ హేమలత, మాజీ సర్పంచ్ పెదమల్లు నారాయణరెడ్డి, ఇనుకుర్తి నీటి సంఘం చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు వెన్నపూస పెంచల రెడ్డి, అక్కెం గోపాల్ రెడ్డి, పెదమల్లు వెంకటేశ్వర రెడ్డి, ఎనిమిరెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గంలో ఉన్న రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు నిర్వహిస్తున్న వారం రోజుల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు మంగళవారంతో ముగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చివరి రోజు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ.కిరణ్ కుమార్, పాఠశాల అధ్యాపకులు గ్రామస్తులు ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులపై అవగాహన



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక రైతు బజార్, మార్కెట్ నందు మంగళవారం కావలి పురపాలక సంఘం ఇంటింటి నుండి సేకరించిన తడి చెత్త విండో విధానం ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేయడం జరుగుతుందని, తయారు చేసిన సేంద్రియ ఎరువును కావలి పురపాలక సంఘం కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఒకటో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. ఈ విండ్రో విధానం ఎలా తయారు చేస్తారని కార్యక్రమంలో క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ సెక్రెటరీ, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి

## అంగవైకల్యాన్ని పారదోలాలి : ఎంపీపీ కేతా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** చిన్నారులందరికీ పోలియోచుక్కలు వేయించాలని, అంగవైకల్యాన్ని పారద్రోలాలని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో మహిమలూరు పి.హెచ్.సి పరిధిలోని ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలకు పల్స్‌పోలియో అవగాహనా శిక్షణా తరగతులను నిర్వహించారు. మహిమలూరు పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ డి.జె.దేవానంద్, డాక్టర్ స్వప్నారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా, మండలస్థాయి అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు. మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల21, 22, 23 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో అన్ని గ్రామాల్లో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేస్తారని, 0–5సంవత్సరాల చిన్నారులందరికీ తప్పకుండా పోలియోచుక్కలు వేయించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. ఏమాత్రం తాస్కారం చేసినా పోలియో సోకే ప్రమాదం ఉంటుందని, బిడ్డలకు పోలియో సోకితే వారి మనుగడ అత్యంత ఇబ్బందికరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అంగవైకల్యం ఒక శాపంలాగా పరిణమిస్తుందని ఆయన పేర్కొన్నారు. బిడ్డలకు అంగవైకల్యం రాకుండేలా పోలియో సోకకుండేలా తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలను 21వతేదీ తమ సమీపపోలియో కేంద్రాల్లో వేచించాలని ఆయన సూచించారు. అధికారులు మాట్లాడుతూ.. పోలియో మహమ్మారిని సమూలంగా పారదోలేందుకు ప్రభుత్వం జాతీయస్థాయి పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈనెల21వతేదీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసే పోలియోకేంద్రాల్లో పోలియో చుక్కలను చిన్నారు లకు వేస్తారని, ఆరోజు వేయించుకోని వారిని గుర్తించి 22, 23 తేదీల్లో వారి ఇళ్ళవద్దకే సిబ్బంది వెళ్ళి పోలియో చుక్కలు వేస్తారని పేర్కొన్నారు. కొండంత చికిత్సకన్నా గోరంతజాగ్రత్త మేలు అన్న నానుడిని అందరూ గుర్తెరగాలని, తమ బిడ్డలకు పోలియోచుక్కలను తప్పకుండా వేయించుకోవాలని వారు కోరారు. శిక్షణ పొందిన వారంతా శ్రద్ధతో అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఎంపిడివో పి.రఫీఖాన్, తహశిల్దారు పి.పద్మజా కుమారి, ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, ఎన్‌ఆర్‌యిజిఎస్ ఏపివో మధు, డాక్టర్ దేవానంద్, డాక్టర్ స్వప్నారెడ్డి, ఎంపిహెచ్‌ఎస్ షేక్ సైదా, ఎంపిహెచ్‌ఏ పి.ఆనంద్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య,ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విభజన నష్టాలను ప్రభుత్వం గుర్తించాలి : మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రజల మనోభావాలు గౌరవించలని బీజేపీ నేత మిడతల రమేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లాలో రాపూర్ సైదాపురం కలవాయి మండలాల విభజనను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు 350 సంవత్సరాల అనుబంధం కలిగిన గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని ఆందోళన చేస్తున్నారు. కండలేరు జలాశయం వల్ల జరిగే నీటి హక్కుల నష్టాలను అర్థం చేసుకొని పొదలకూరు మనుబోలు మండలాల్లో నిరసనలు తెలుపుతున్నారు. ప్రభుత్వంపై ప్రజలలో వస్తున్న వ్యతిరేకతకు గల కారణాలను కూటమి ప్రభుత్వం గ్రహించాలి. ప్రజలలో వస్తున్న అసమ్మతి నిరసనలు క్రమేణ మహా ఉద్యమంలో రూపుదిద్దుకుంటుంది. ప్రభుత్వం ప్రజల మనోభావాలను నిరసనలకు గల కారణాలను అర్థం చేసుకోవాలి.. నిరంకుశ నిర్ణయం చేయవద్దని విజ్ఞప్తి. ఈనెల 25వ తేదీ వరకు మాత్రమే విభజన సబ్ కమిటీ అభ్యంతరాలు స్వీకరించనుంది. సమయం తక్కువగా ఉన్నందున జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈఓ తెలుగు గంగాధికారులు వెంటనే ప్రభుత్వానికి నివేదికలు పంపాలని ప్రకటనలో రమేష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ఏర్పడిన తర్వాత ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఇచ్చిన ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి.

# మేధావి ఆంగ్ల అధ్యాపకులు రాధాకృష్ణమూర్తి అస్తమయం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి జవహర్ భారతి కళాశాలలో 37 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ఆంగ్లభాష శాస్త్ర అధ్యాపకులుగా పనిచేసే ఎంతోమంది విద్యార్థులను మేధావులుగా భాషావేత్తలుగా తయారుచేసిన తర్వాత రాధాకృష్ణమూర్తి సోమవారం రాత్రి శ్వాసకోస వ్యాధితో కావలి వారి స్వగృహంలో తుది శ్వాస విడిచారు. వీరు 1968వ సంవత్సరంలో జవహర్ భారతి కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకులుగా నియమితులయ్యారు. వీరు ఆంగ్ల భాష శాస్త్ర అధ్యాపకులైన సంస్కృతం, తెలుగు, భాష సాహిత్యం, పట్ల అదే స్థాయిలో ప్రతిభ పాటవాలు కలిగి ఉన్నారు. విద్యార్థులకు తెలుగు, ఆంగ్లము, సాంస్కృత భాషా సాహిత్యాలలో ఏ సందేహం వచ్చినా కూలకాశంగా నివృత్తి చేయగలిగిన కోవిదుడుకి జవహర్ భారతి డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి రెండు పర్యాయాలు ప్రిన్సిపాల్‌గా అవకాశం ఇచ్చిన దాన్ని సున్నితంగా తిరస్కరించారు. బోధన పట్ల ఆసక్తి కనపరిచారు. ప్రతినిత్యం పుస్తక పఠనం తన దైనందిక జీవితంలో ఒక భాగం, ఒక్క మాటలో ఒక్క వాక్యంలో ఎంతో భావం స్ఫూర్తినిచ్చే విధంగా మాట్లాడగలిగిన మహా మేధావి, పండితులు వీరి మరణం జవహర్ భారతి కే కాక, విద్యార్థి లోకానికి తీరని లోటని తెలిపారు.



## కృష్ణపట్నంలో వైద్య శిబిరం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నంలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేసినట్లు మెడికల్ ఆఫీసర్ దేవీ కృప తెలిపారు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచన చేస్తూ కృష్ణపట్నం గ్రామపంచాయతీ పరిధి రాంనగర్, హరిజనవాడ ప్రాంతాలలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. సాదారణ జ్వరాలు, జలుబు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు వైద్యాధికారులు అవగాహన కల్పించారు. హరిజనవాడ, రాంనగర్ కూడలిలో వైద్యశిబిరం నిర్వహించి ముందస్తుగా మందులు పంపిణీ చేశారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వనీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని తద్వారా దోమల ఉధృతి తగ్గించవచ్చని చెప్పారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్స్ మార్క్, నిర్మల, హెల్త్ అసిస్టెంట్స్ బాలకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పి శోభారాణి, ఎఎన్‌ఎం సుబ్బమ్మ, ఆశాలు సుజాత, పూజిత పాల్గొన్నారు.

## విశాఖపట్నంకు బస్సు పునఃప్రారంభంపై హర్షం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి విశాఖపట్నంకు బస్సు పునఃప్రారంభించడంపై టీడీపీ టీఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బొజ్జా శ్రీనివాసులు మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల డిపో అధికారులు బస్సు రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఉన్నతాధికారులతో చర్చించి బస్సు పునఃప్రారంభించేలా చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారితోపాటు ప్రయాణికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో నివాసం అగ్నికి ఆహుతి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కోడూరు పాత పాలెంలో మంగళవారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం నిరుపేద కుటుంబ జీవితాన్ని బూడిది చేసింది కోడూరు శారదమ్మ నివాసంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి కళ్ళముందే ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు 2.5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా అదృష్టవశాత్తు కుటుంబ సభ్యులు ప్రాణాలతో బయటపడడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే సమాచారం అందుకున్న అగ్గిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

## పేదవారి ఆకలి తీరుస్తున్న మారిశెట్టి భాస్కర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ పాతూరు వాస్తవ్యులైన మార్చేటి భాస్కర్, సునీత వారి కుమారుడు వెంకట జయంత్ సహకారంతో మంగళవారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో బుడంగుంట గిరిజన కాలనీలో పేదలకు ఆహారాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవ సంస్థ వ్యవస్థాపకులు సురేంద్ర మాట్లాడుతూ.. భాస్కర్ వారి కుటుంబ సభ్యులు గత పది సంవత్సరాల నుండి ప్రతినెల ఒకరోజు ఎక్కడో ఒకచోట పేదలకు ఆకలి తీరుస్తూ మానవత్వాన్ని చాటుకున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే మంగళవారం కూడా మా సంయుక్త సేవ సంస్థ ద్వారా ఈ పేదలకు ఆకలి తీర్చారని తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## బీదకు శుభాకాంక్షలు తెలిపిన చల్లా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు పార్టీ అధిష్టానంజిల్లా రథసారథిగా నియమించడం పట్ల మంగళవారం వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ బీద రవిచంద్రను కలిసి శుభాకాంక్షలు తెలిపారు పుష్పగుచ్చాను అందజేసి శాలువాను కప్పి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిష్టించాలని ఆకాంక్షించారు పనిచేసే వారికి పార్టీలో సముచితస్థానం కల్పించే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకుడు లోకేష్ సంసిద్ధంగా ఉంటారని కావున కార్యకర్తలే బలంగా తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందన్నారు.

## ఆధార్ శిబిరలను సద్వినియోగం చేసుకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో బీ.శ్రీనివాసులు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో ఆధార్ నమోదు, చేర్పులు, మార్పులు చేయించుకోవచ్చన్నారు. మండలంలోని బిజ్జంపల్లి, కృష్ణంపల్లి, అప్పసముద్రం, దాసరిపల్లి, గండిపాళెం, ఉదయగిరి బీసీ కాలనీ జడ్పీ ఉన్నత, పట్టణంలోని ప్రభ్వు ఉన్నత పాఠశాలలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాలు ఈనెల 24వ తేదీ వరకు కొనసాగుతాయని, విద్యార్థులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రైతులు ఆధునిక విధానాలు పాటించి అధికదిగుబడులు పొందాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు ఆధునిక విధానాలు పాటించి తగిన మెళుకువలతో పైర్లు సాగుచేసి అధికదిగుబడులు పొందాలని పలువురు శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఉన్నతాధికారులు కోరారు. ఆత్మకూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సోమవారం నిర్వహించిన రైతు సదస్సులో వారంతా ప్రసంగించారు. రబీపంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు గురించి చర్చాగోష్టి నిర్వహించారు. తొలుత సహాయ వ్యవసాయ సంచాలకులు శైలజాకుమారి ప్రసంగిస్తూ రైతులు శాస్త్రవేత్తల సహాయ సహకారాలతో వారు సూచించిన పదధతుల్లో అనుమానాలను శాస్త్రవేత్తలతో చర్చించి వారి సూచనలతో తక్కువఖర్చుతో అధికదిగుబడులు సాధించాలని సూచించారు. పొదలకూరు వ్యవసాయ పరిశోధనాకేంద్ర అధికారిణి వి.సురేఖ మాట్లాడుతూ.. మినుము, పెసర, శనగ (పప్పుదినుసులు) పంటలపై వచ్చే తెగుళ్ళను, పురుగులను నివారించేందుకు తగిన మందులను మరియు యాంత్రిక విధానాలను గురించి వివరించారు. రైతుల సందేహాలను ఆమె నివృత్తిచేశారు. కృషివిజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త కె.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. వివిధ పంటల్లో వచ్చే కలుపు మొక్కలు, వాటి నివారణకు వాడాల్సిన మందులగురించి వివరించారు.



జిల్లావనరుల కేంద్ర అధికారి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ తమ అనుభవాలతో వరిపైరుపై వచ్చే వివిధ తెగుళ్ళు, కాటకాలు, నివారణా పద్ధతుల గురించి వివరించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, అనంతసాగరం ఎంఏవో, ఏఎస్‌పేట మండలవ్యవసాయాధికారి సురేష్‌బాబు, ప్రయోగశాల వ్యవసాయాధికారిణి పి.చంద్రభాను, గ్రామాల వ్యవసాయసహాయకులు, 3మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత : తహసిల్దార్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమంద్వారా అత్యంత ప్రాధాన్యతతో చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు తహశిల్దారు పి.పద్మజాకుమారి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు 'వన్‌మంత్ -వన్‌విలేజ్-ఫోర్ విజిట్స్' కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలంలోని జంగాలపల్లి రెవిన్యూ గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్థులనుండి భూసమస్యలు, రెవిన్యూసమస్యలు, రెవిన్యూసేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు తదితరాలకు సంబంధించిన ప్రజాసమస్యలను తహశిల్దారు స్వీకరించి వారినుండి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి అర్జీలోని సమస్యను ఒకనెల వ్యవధిలోగా పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను గ్రామీణస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సరికొత్త కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తామని, ప్రజాసమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని పద్మజాకుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పి.రఫీఖాన్, డిప్యుటి తహశిల్దారు స్వరూప్, మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ ఎస్.కొండయ్య, విఆర్వో మురళీ, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు.. ఆస్థి అప్పగింత

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఒక మహిళను మోసపు మాటలతో మభ్యపెట్టిన ఆమె చెల్లెలికుమారుడు ఆస్థిని కాజేయగా బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దుచేసి ఆస్థిపత్రాలను ఆ మహిళకు అందజేశారు. మర్రిపాడు మండలం తిక్కవరంకు చెందిన గంగినేని సుబ్బమ్మ భర్తచనిపోగా వారసులెవ్వరూ లేనందున తన చెల్లెలు కుమారుడు ఆమెవద్దకు చేరుకొని అండగా ఉంటానని నమ్మబలికి మాయమాటలతో మోసం చేసి ఆమె ఆస్థిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఇతర ఆస్థులను కూడా స్వాధీనం చేసుకున్నాడు. ఈమేరకు వెంకటసుబ్బమ్మ ఆర్డీవో పావనికి ఫిర్యాదు చేయగా ఆమె విచారణ జరిపి వయోవృద్ధుల ట్టంమేరకు ఆ రిజిస్ట్రేషన్‌ను రద్దుపరిచింది. ఆస్థిపత్రాలను మంగళవారం ఆర్డీవో పావని బాధితురాలు వెంకటసుబ్బమ్మకు అందజేశారు. మోసపోయిన వెంకటసుబ్బమ్మకు ఆస్థిని అందజేసి అండగా నిలిచిన ఆర్డీవోకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



## ఆత్మకూరులో క్లూస్‌టీమ్ ఏర్పాటు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సబ్‌డివిజన్‌పరిధిలో నేరపరిశోధనకు గాను ఆత్మకూరులో ఒక క్లూస్‌టీమ్ వాహనాన్ని, బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈప్రాంతంలో ఏదేని చోరీలు, ఇతర నేరాలు జరిగితే నేరనిర్ధారణపరిశీలనకు నెల్లూరునుండి బీందాలు రావాల్సి ఉండేది. జాప్యంతో ఆనవాళ్ళు కూడా మారుతుండేవి. కాగా ఆత్మకూరు సబ్‌డివిజన్ ప్రాంత సౌకర్యార్థం ఇక్కడే క్లూస్‌టీమ్‌ను, ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటుచేశారు. ఇకనుండి ఆత్మకూరు ప్రాంతంలో ఏదేని నేరాలు జరిగితే ఆధారాలసేకరణ వేగవంతం అవుతుందని స్థానిక డిఎస్‌పి కె.వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈబృందం 10పోలీస్‌స్టేషన్ల పరిధిలో నేరాధారాల సేకరణ జరుపుతారని డిఎస్‌పి పేర్కొన్నారు.




## శ్మశానంలో ట్రీట్మెంట్ ప్లాంటు నిర్మాణం తగదు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి సమీపంలోని శ్మశానవాటిస్థలంలో వాటర్‌ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు యోచన తగదని, ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని గ్రామస్థులు కోరారు. అక్కడ ట్రీట్మెంట్‌ప్లాంటు ఏర్పాటుపట్ల వారంతా వ్యతిరేకిస్తూ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్డీవో భూమిరెడ్డి పావనికి వారు ఒక వినతిపత్రం అందజేశారు. వెంకట్రావుపల్లి రజకులు, ఎస్సీలు, ఎస్టీలు 100సంవత్సరాలుగా ఈస్థలాన్ని శ్మశానంగా వాడుకుంటున్నారని, అక్కడ ట్రీట్‌మెంట్‌ప్లాంట్ ఏర్పాటు తగదని, ప్రత్యామ్నాయంగా మరో స్థలాన్ని ఎంపికచేసుకోవాలని వారు కోరారు.

## వ్యాసరచన విజేతలకు బహుమతాప్రదానం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇంధనపొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు మంగళవారం సాయంత్రం విత్యుత్‌శాఖ అధికారులు బహుమతీప్రధానం గావించారు. ఆత్మకూరు ఏడీఈ బి.చిన్నస్వామినాయక్, ఉదయగిరి ఏడియి టి.సుధీర్, ఆత్మకూరు టెక్నికల్ ఏఈ ప్రసన్నకుమార్, జేఈ మురళీ, అనంతసాగరం ఏఈ సురేష్, మండల విద్యాశాఖాధికారిణి సిహెచ్.అనంతలక్ష్మిలు విజేతలకు బహుమతీప్రధానంగా గావించారు. ఈ సందర్భంగా చిన్నస్వామినాయక్ మాట్లాడుతూ.. విద్యార్థినీ, విద్యార్థులతో విద్యుత్ ఎలా పొదుపు చేయాలి, తదనుగుణంగా కలిగెడి ప్రయోజనాలను వివరించారు. సోలార్ విద్యుత్ వలన ప్రయోజనాలను వివరించారు.

## ఆత్మకూరులో ఇంధనపొదుపు అవగహనా సదస్సులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ ఇంధనపొదుపు వారోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు డివిజన్‌లో ఈఈ భానునాయక్ పర్యవేక్షణలో ఏడియి చిన్నస్వామినాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహనా సదస్సులను నిర్వహిస్తూ వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం ఆత్మకూరులో చిన్నస్వామినాయక్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. విద్యుత్‌ను పొదుపుగా వాడుకొని భావితరాలకు వెలుగునిద్దాం అనే నినాదంతో వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈమేరకు పలుచోట్ల వివరాలతో కూడిన ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేయించారు. కరపత్రాలను పంచిపెడుతున్నారు. విద్యుత్‌ను ఎలా పొదుపుగా వినియోగించుకోవాలనే అంశాలగురించి వారు సదస్సులో వినియోగదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏయిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, జీఎంకే ట్రస్టు ప్రతినిధి గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గండిపాళెం గుంటుపల్లి కొండయ్య-సుబ్బమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకుని మొక్కల పెంపకాన్ని చేపట్టాలన్నారు. విద్యార్థులు సైతం కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అనంతరం సరస్వతిదేవికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య, ప్రధానోపాధ్యాయుడు రవీంద్రయ్య, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్టేషను సందర్శించిన డీఎస్పీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సర్కిల్ కార్యాలయాన్ని, పోలీస్టేషన్ను మంగళవారం కావలి డీఎస్పీ శ్రీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని పోలీస్టేషన్లలో నమోదైన పలు కేసుల వివరాలు అడిగి తెలుసుకుని సీఐ ఎన్.వెంకటరావు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనా రెడ్డిలతో చర్చించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడిపినా, పరిమితికిమంచి ప్రయాణికులు చేరవేసినా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సం బంధిత రికార్డులతో సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## చేనేతలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామంలో నివసిస్తున్న చేనేతలకు నిత్యవసర సరుకుల కిట్లను మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి సూచనలతో పొంగూరు గ్రామంలో నెస్లే వారి సౌజన్యంతో జిల్లా జాయింట్ కలెక్టర్, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మండల తహసీల్దార్ చౌరవతో వరద బాధితుల సహాయార్థం పొంగూరు గ్రామంలోని 40మంది చేనేత కార్మికులకు 13 రకాల వంట సామాగ్రిగల నిత్యావసర కిట్లు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పొంగూరు ఉపసర్పంచ్ ఏలూరు శివ, ఏలూరు రమణయ్య, ఏలూరు రామచంద్రయ్య, వూరిబిండి పెంచలరెడ్డి, డీలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తంగేడుపల్లి శ్రీనివాసులు, పొంగూరు డీలర్ శ్రీనివాసులు, మండల టీడీపీ తెలుగుయువత ఉపాధ్యక్షులు గుమ్మా.రవీంద్ర రెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శాఖాపురం సురేష్, విఆర్ఓ డి.రాజశేఖర్, గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## ధనుర్మాస కార్యక్రమాలు ప్రారంభం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** శ్రీమహావిష్ణువు అత్యంత ప్రీతిపాత్రమైన ధనుర్మాసం ప్రారంభమైంది ఈ మాసాన్ని పురస్కరించుకొని వైష్ణవాలయాలలో అనేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ధనుర్మాసం డిసెంబర్ మధ్య నుండి జనవరి మధ్య వరకు విష్ణుమూర్తి అత్యంత ఉంటుంది దేవతలకు బ్రహ్మ ముహూర్తం లాంటిది గోదాదేవి తన తిరుప్పావై పాటలతో విష్ణువుని స్తుతించే మాసంగా జరుపుకుంటారు. ఈ నెలలో వైష్ణవులు ధనుర్మాస వ్రతం ఆచరించి సుప్రభాతానికి బదులుగా తిరుప్పావైని పటిస్తారు. సాధువులకు ఇది శ్రేష్టమైన సమయమని పెద్దలు తెలియజేస్తున్నారు. ఈ మాసంలో శుభకార్యములు చేయరని కానీ విష్ణు పూజలకు ధనుర్మాసమునకు శ్రేష్టమైన మాసమని అంటారు.

**ధనుర్మాసం ప్రత్యేకత :** సూర్యుడు ధనుర్రాశుల్లోకి ప్రవేశించే మాసం విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరంగా ఉంటుందని గోదాదేవి వ్రతం శ్రీకృష్ణుని భర్తగా పొం దేందుకు గోదాదేవి నెల రోజులు పాటు ఈ వ్రతాన్ని ఆచరించింది అన్నారు. అందుకే గోదాదేవిని పూజిస్తారు. ఈ మాసం దివ్య ప్రార్థనలకు సాత్విక పూజలకు అనువైనది వైష్ణవ ఆలయాలలో తిరుప్పావై పాడతారు. ఈ నెలలో దానాలు హోమాలు చేయడం శుభప్రదంగా ఉంటుంది కొందరు పూర్తి నెల లేదా కొద్ది రోజులు నిష్టతో వ్రతాలు చేస్తారు ఇంటి ముందు పండుగనెల అంతయు రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దుతారు. ధనుర్మాసం అంటే విష్ణుభక్తి గోదాదేవిల ఆధ్యాత్మిక సాధన పవిత్రమైన వాతావరణం కలిగిన ఒక ప్రత్యేక మాసం.

## రోడ్డు వేసేందుకు సాకులు చెప్పడమేకానీ..

# సమస్యలకు పరిష్కారమేదీ?

### నేలపై కూర్చొని మహిళా ఎంపీటీసీ నిరసన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రతి మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు సాకులు చెబుతున్నారే తప్ప సమస్యలకు పరిష్కారం మార్గం చూపిన పాపాన పోలేదని బండగానిపల్లి ఎంపీటీసీ కాకు విజయమ్మ, ఆమె భర్త. జిల్లా సీపీఎం నాయకుడు వెంకటయ్యతో కలిసి నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఎంపీపీ మూలె పద్మజ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు సమస్యలపై గళమెత్తారు. 13 గ్రామాలకు చెందిన 16వేల మంది జనాభా గత రెండు దశాబ్దాలుగా అంసపూర్తిగా ఉన్న 3.2 కిలోమీటర్ల ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్రోడ్డును పూర్తి చేయాలని పాలకులు, అధికారులకు మొరపెట్టుకుంటున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. కంకర రాళ్లు తేలి. కోతకు గురైన రహదారిపై ప్రజలు రాకపోకలు సాగించలేక ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. గతంలో ఆర్ అండ్ బీ, ఆటవీ శాఖ ఆధ్వర్యంలో రెండు పర్యాయాలు తూతూ మంత్రంగా మరమ్మత్తు పనులు చేపట్టి నిధులు స్వాహా చేశారన్నారు. ప్రస్తుతం రోడ్డు మరమ్మత్తులకు అధికారులు ప్రతిపాదనలు పంపినా నిధులు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. మండలంలోని గండిపాళెం గ్రామంలో నాలుగు నెలలుగా ఉపాధి హామీ పనులు నిర్వహించకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. ఓవైపు చేసిన పనులకు వేతనాలు రాక, మరోవైపు పనులు కల్పించకపోవడంతో గ్రామాల్లో వలసలు అధికమయ్యే పరిస్థితులు దాపురించాయన్నారు. అధికారులు సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలని ఎంపీపీ పాలకులు, అధికారులను కోరారు. అనంతరం అధికారులు వారి వారి శాఖల యొక్క ప్రగతిని సమావేశంలో చదివి వినిపించారు. విద్యుత్ శాఖ తరుపున ఎవ్వరు హాజరు కాకపోవడంతో ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. షొకాజ్ నోటిస్ జారిచేయాలనీ ఎంపీడీఓకు తెలిపారు. సమావేశాలకు ఎప్పుడు హాజరు కావడం లేదని గ్రామాల్లో ఎక్కువగా విద్యుత్ సమస్యలు ఉన్నాయని ప్రజా ప్రతినిదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీ.శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ మట్ల శాంతి, మాజీ సొసైటీ అధ్యక్షుడు మూలె వినయెడ్డి, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ల పరిశుభ్రతపై ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

### మురుగునీటి సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో వన్ డిపో, టూ డిపో, మెయిన్ ఆర్టీసీ బస్టాండ్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టూ డిపోలో 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమానికి అనుగుణంగా పరిశుభ్రత మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మెయిన్ ఆర్టీసీ బస్టాండ్‌లో మురుగునీరు బయటకు రావడం, పరిశుభ్రత లోపాలు ఉన్నాయని గుర్తించామన్నారు. ఈ సమస్యలపై వెంటనే స్పందించి, మున్సిపల్ ఇంజనీర్ శేషగిరిరావు, ఆర్టీసీ ఇంజనీరింగ్ అధికారులు వెంకటేశ్వర రావు, ఆర్టీసీ ఆర్ఎం షమీమ్ పిలిపించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. బెంగళూరు బస్టాండ్, తిరుపతి నాన్‌స్టాప్ బస్సుల ప్రాంతం, కసుమూరు బస్టాండ్ వంటి కీలక ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధతో పరిశుభ్రత పెంచాలని, బయట నుంచి డ్రైనేజ్ నీరు రాకుండా మున్సిపల్, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో సమస్యలను సరిదిద్దాలని స్పష్టం చేశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్టాండ్లను శుభ్రంగా, సౌకర్యవంతంగా ఉంచడమే ఆర్టీసీ లక్ష్యమని తెలిపారు.

## భద్రతా సాంకేతికతల్లో ఎస్ఈఐఎల్ ఎనర్జీకి

# జాతీయ స్థాయి గుర్తింపు




**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ మరో ప్రతిష్టాత్మక గౌరవాన్ని తన ఖాతాలో వేసుకుంది. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన అంతర్జాతీయ అగ్ని భద్రత, సెక్యూరిటీ ప్రదర్శన, సదస్సు, అవార్డుల కార్యక్రమంలో సంస్థకు 'స్మార్ట్, అత్యాధునిక భద్రతా సాంకేతికతల అమలులో ఉత్తమ ప్రతిభ' జాతీయ అవార్డు లభించినట్లు సంస్థ ప్రకటించింది. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నూతన తరం భద్రతా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా అమలు చేసినందుకుగాను ఎస్ఈఐఎల్ ఎనర్జీ చేసిన విశిష్ట కృషికి ఈ అవార్డు దక్కింది. ఉద్యోగులు, సిబ్బంది, ఆస్తుల రక్షణలో అత్యాధునిక విధానాలను అనుసరిస్తూ భద్రతా ప్రమాణాలను కొత్త స్థాయికి తీసుకెళ్లినందుకు అవార్డు కమిటీ ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించింది. ఈ సందర్భంగా సంస్థ ముఖ్య కార్యనిర్వాహక అధికారి జన్మేజయ మహాపాత్ర మాట్లాడుతూ.. భద్రతను సంస్థ అత్యున్నత ప్రాధాన్యంగా భావిస్తూ నూతన సాంకేతికతలను నిరంతరం వినియోగిస్తున్నామని తెలిపారు. బృందం మొత్తం చూపుతున్న అంకితభావానికి ఈ జాతీయ అవార్డు స్ఫూర్తిదాయక గుర్తింపుగా నిలుస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమంలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సూర్యకిరణ్ ఏఎస్ఎం రాజేష్‌రెడ్డి అవార్డును స్వీకరించారు. భవిష్యత్తులోనూ భద్రతా రంగంలో నూతన ప్రమాణాలను నెలకొల్పుతూ పరిశ్రమకు మార్గదర్శకంగా నిలుస్తామని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

# ధనుర్మాస పూజలు ప్రారంభం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు ఆలయాల్లో మంగళవారం ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండలంలోని గండిపాళెం సిద్ధేశ్వరాలయం, గంగమ్మతల్లి, రామాలయం, ఉదయగిరి పట్టణంలోని పార్వతీ పరమేశ్వరాలయం, సంతానలక్ష్మి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అర్చకులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు, అభిషేకాలు చేపట్టారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అర్చకులచే గోత్రమానాలతో అర్చనలు చేయించుకున్నారు. ధనుర్మాసంతో సంక్రాంతి పండుగ నెల ప్రారంభం కావడంతో మహిళలు నివాసాల ముంగిట రంగువల్లులు వేసి శ్రీకారం చుట్టారు.

## రాష్ట్ర మాజీ మంత్రి కాకాణికి కృతజ్ఞతలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కార్యదర్శిగా తనకు పదవి ఇచ్చినందుకు రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశామని మహిళా విభాగం కార్యదర్శి, పోలం రాజు గుంట సర్పంచ్ దువ్వూరు హారిక రెడ్డి మంగళవారం తెలిపారు. జిల్లాస్థాయిలో మహిళా సమస్యలు పట్ల పోరాటం చేసేందుకు బాధ్యతలు అప్పగించడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రితోపాటు మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి, దువ్వూరు విజయసేనారెడ్డి, సన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ధనుర్మాస కార్యక్రమం ప్రారంభం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ధనుర్మాసాన్ని పురస్కరించుకొని తిరుమల నగర్‌లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మొదటి రోజు కార్యక్రమంకు ఉభయ దాతలుగా సొసైటీ సీఈవో మేకల రమణయ్య ధర్మపత్ని ప్రసన్న కుమారులు వెంకట హేమంత్ యాదవ్ నిఖిల్ ఆర్యలు ఉభయకర్తలుగా కార్యక్రమాలు జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల చారి ఆధ్వర్యంలో ఉభయకర్తలు స్వామివారి పూజా సామాగ్రితో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు కార్యక్రమంలో జరిపించారు. అలాగే స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉభయకర్తలు స్వామి వారి పూజా సామాగ్రితో ముమ్మారు ప్రదక్షిణ చేశారు. ఈ సందర్భంగా తిరుమల చారి మాస ప్రత్యేకతను విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా : ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, తమ క్యాంపు కార్యాలయంలో ప్రజలతో నేరుగా సమావేశమై వారి అర్జీలు, సమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చిన వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ని కలిసి తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను వివరించారు. ప్రజలు వినిపించిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే ఎంతో శ్రద్ధగా, ఓర్పుతో విని, వాటి తీవ్రతను అర్థం చేసుకున్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో తక్షణమే చరవాణిద్వారా మాట్లాడి, సమస్యలపై పూర్తి వివరాలు తెలియజేస్తూ వీలైనంత త్వరగా పరిష్కారం చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి, ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే స్పందనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా కాకర్ల సురేష్ తెలిపారు.